సాక్షి యాదాద్రి భువనగిరి

మంగళవారం ॥ 29 ॥ అక్టోబర్ ॥ 2024



బుద్ధవనం సందర్శన
నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని వివిధ బౌద్ధవిహారాలకు చెందిన బౌద్ధ గురువులు సోమవారం సందర్శించారు. - 10లో



డిగ్రీ సీట్లు ఖాళీ
ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 62 డిగ్రీ కళాశాలల్లో ఈ విద్యా సంవత్సరం పెద్ద సంఖ్యలో సీట్లు ఖాళీగా ఉన్నాయి. - 10లో



ధాన్యం కొనుగోళ్లలో జాప్యం
వరి కోతలు మొదలై నెల రోజులు గడుస్తున్నా జిల్లాలోని పలుచోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. - 11లో

న్యూస్‌రీల్

4న ఉమ్మడి జిల్లాలో బీసీ కమిషన్ పర్యటన

భువనగిరిటౌన్ : రాష్ట్ర బీసీ కమిషన్ నవంబర్ 4వ తేదీన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పర్యటించనుందని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి యాదయ్య తెలిపారు. సోమవారం బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సంచార జాతుల (ఎంబీసీ) కులాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన బీసీ కమిషన్ పర్యటన వివరాలు వెల్లడించారు. బీసీ కమిషన్ పర్యటనలో వివిధ బీసీ కులాల రాష్ట్ర అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు పాల్గొని సమస్యలపై రాతపూర్వకంగా విన్నవించాలని సూచించారు. ఈ సందర్భంగా బీసీ కులాల ప్రతినిధులు పలు సమస్యలపై యాదయ్యకు వినతిపత్రం అందజేశారు.

సాయిధామం సేవలు భేష్



గోశాలను సందర్శించిన హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్‌పర్సన్ విజయ భారతి

బొమ్మలరామారం : మండలంలోని సాయిధామం ఆశ్రమాన్ని సోమవారం జాతీయ మానవ హక్కుల కమిషన్ సాయిధామం ఆశ్రమ నిర్వాహకులు చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు బాగున్నాయని జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ విజయ భారతి కొనియాడారు. బొమ్మలరామారం మండలంలోని పెద్ద పర్వతాపూర్‌లో గల సాయిధామం ఆశ్రమాన్ని సోమవారం ఆమె సందర్శించారు.ఆశ్రమంలోని గోశాల, ఆలయాలు, సాధకులు అవాసాలను పరిశీలించారు.దాతల సహకారంతో పదవ తరగతి వరకు ఉచితంగా ఇంగ్లిష్ మీడియం స్కూల్ నిర్వహించడం గొప్ప విషయమన్నారు. నాణ్యమైన ఉచిత విద్య, ఆధ్యాత్మిక చింతన, ఉచిత యోగ శిక్షణ అందజేస్తున్న ఆశ్రమ పీఠాధిపతి రామానంద ప్రభూజీని అభినందించారు. అశ్రమ అభివృద్ధికి తనవంతు సహాయ, సహకారం అందజేస్తానన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



సతీష్‌కుమార్ సతీమణి పూజితకు బాండ్ అందజేస్తున్న బాల్యమిత్రులు

రామన్నపేట : నిజమైన స్నేహానికి నిదర్శనంగా నిలిచారు.. రామన్నపేటకు చెందిన 1997–98 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు. తమ బాల్య స్నేహితుడు నల్ల సతీష్‌కుమార్ జూన్ 22న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతనికి భార్య, ఐదు సంవత్సరాల కుమారుడు ఉన్నారు. స్నేహితుని కుటుంబం ఆపదలో ఉన్న విషయం తెలుసుకున్న పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు రూ.3లక్షలు సేకరించారు. సతీష్‌కుమార్ కుమారుడు అయాన్స్ పేరున బ్యాంకులో డిపాజిట్ చేశారు. ఇందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని సోమవారం సతీష్ భార్య పూజితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం పాండు, గంజి శశిధర్, ఎమ్మె మల్లేష్, చింతకుంట్ల రాజు, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

రంగాపూర్ వాసికి అంబేద్కర్ నేషనల్ అవార్డు



నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న మైలారం జంగయ్య

బొమ్మలరామారం : మండలంలోని రంగాపూర్‌కు చెందిన ప్రజా ఉద్యమకారుడు మైలారం జంగయ్యకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్నారు.హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగిన బహుజన సాహిత్య అకాడమి రాష్ట్రస్థాయిక కాన్ఫరెన్స్‌లో సినీగేయ రచయిత మల్లిక్, అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటాలకు గుర్తింపుగా అవార్డు దక్కినట్లు జంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్‌ఏ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు ఎం.ఎం గౌతమ్, నీలిపాక ఫణికుమార్, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు వెంకాయమ్మ, మామిడాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవమూర్తులకు హారతినిస్తున్న ప్రధానార్చకుడు



శివాలయంలో పూజలు చేస్తున్న అర్చకుడు

నృసింహుడికి లక్ష పుష్పార్చన

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సోమవారం ఏకాదశిని పురస్కరించుకుని లక్షపుష్పార్చన పూజలు నేత్రపర్వంగా చేపట్టారు. వేకువజామున సుప్రభాత సేవతో స్వయంభూలను మేల్కొలిపిన అర్చకులు నిజాభిషేకం, సహస్రనామార్చనలు జరిపించారు. అలాగే వివిధ రకాల పూలతో స్వామి, అమ్మవారికి పుష్పార్చన చేశారు. ఈ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఇక ప్రధానాలయ ముఖ మండపం, ప్రాకార మండపంలో శ్రీసుదర్శన నారసింహహోమం, గజవాహన సేవ, నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, స్వామి, అమ్మవారి జోడు సేవోత్సవం ఘనంగా నిర్వహించారు. అదే విధంగా శ్రీపర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో రుద్రాభిషేకం, బిల్వార్చన తదితర పూజలు చేపట్టారు.

ఎవరెస్ట్ అధిరోహకుడికి సన్మానం



గోశిక సంపత్‌కుమార్‌ను సన్మానిస్తున్న స్నేహితులు

చౌటుప్పల్ : ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించిన చౌటుప్పల్‌కు చెందిన గోశిక సంపత్‌కుమార్‌ను సోమవారం 1992–93 బ్యాచ్ టెన్త్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సంపత్‌కుమార్ పిన్న వయసులోనే ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. యువకుడి తల్లిదండ్రులు బాలరాజు–మాధవి దంపతులను సైతం సత్కరించారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త గోశిక అంజయ్య, బాల్యం వెంకటాచలపతి, ముత్యాల హనుమంతరెడ్డి, పెద్ది కృష్ణ, బడుగు బాలరాజు, గోశిక విఠలేశ్వర్, చింతల బాలకృష్ణారెడ్డి, బడుగు మోహన్ బాబు, పాశం నాగరాజు, వనం భాస్కర్, బడుగు జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌గా హనుమంతరావు

హనుమంతు కె.జెండగే బదిలీ.. విధుల్లో చేరిన నూతన కలెక్టర్

- రెవెన్యూ అదనపు కలెక్టర్, భువనగిరి ఆర్డీఓకూ స్థానచలనం
- త్వరలో మరికొందరు అధికారులు..
- బదిలీలపై జోరుగా చర్చ

సాక్షి, యాదాద్రి : జిల్లా కలెక్టర్‌గా మంత్రిప్రగడ హనుమంతరావు నియమితులయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం 11 మంది కలెక్టర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. అందులో భాగంగా యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే బదిలీ అయ్యారు. సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్‌గా పనిచేస్తున్న హనుమంతరావును యాదాద్రి కలెక్టర్‌గా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అదే రోజు సాయంత్రం ఆయన బాధ్యతలు చేపట్టారు. హనుమంతు కె.జెండగేతో పాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్, భువనగిరి ఆర్డీఓ అమరేందర్ కూడా స్థాన చలనం కలిగింది.జిల్లాలో ఒకే రోజు ముగ్గురు ఉన్నతస్థాయి అధికారులు ట్రాన్స్‌ఫర్ కావడం చర్చనీయాంశమైంది. త్వరలో మరికొందరు అధికారులకు స్థానభ్రంశం కలగనున్నట్లు తెలుస్తోంది.

ఎమ్మెల్యేల విజ్ఞప్తి మేరకేనా!

బదిలీలు రాజకీయ ఒత్తిళ్లతో జరిగాయా.. వారి సొంత ఆప్షన్లా?, లేదంటే ప్రభుత్వపరంగా మరేమైనా కారణాలు ఉన్నాయా? అన్న చర్చ సాగుతోంది. జిల్లాలోని పలువురు ఉన్నతాధికారులు పనుల నిర్వహణ, సమస్యల పరిష్కారంలో వేగంగా స్పందించడం లేదని, వారిని బదిలీ చేయాలని జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి బదిలీ చేయాలని కోరినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే తాజా బదిలీలు జరిగాయన్న చర్చ నడుస్తోంది. ఇదిలా ఉండగా రెవెన్యూ శాఖలో మరికొందరు అధికారుల బదిలీలు కూడా ఉంటాయని ఓ ప్రజాప్రతినిధి సాక్షితో చెప్పారు.



నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ఎం.హనుమంతరావు

రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా వీరారెడ్డి

రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా పి.బెన్‌షాలోమ్ జిల్లాలో ఏడు నెలలకు పైగా పనిచేశారు. 2024 మార్చి 17న ఆయన విధుల్లో చేరారు. రెండు రోజుల పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గానూ విధులు నిర్వర్తించారు. బెన్‌షాలోమ్ స్థానంలో హెచ్‌ఎండీఏ హైదరాబాద్‌లో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ జి.వీరారెడ్డి బదిలీపై వస్తున్నారు. వీరారెడ్డి గతంలో యాదాద్రి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా పనిచేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా విధులు నిర్వర్తించారు.



నూతన కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతిస్తున్న హనుమంతు కె.జెండగే

ఆర్డీఓగా కృష్ణారెడ్డి బాధ్యతల స్వీకరణ

మేడ్చల్ మల్కాజ్‌గిరి వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ (డీడబ్ల్యూఓ) జిల్లా అధికారిగా పనిచేస్తున్న కృష్ణారెడ్డి భువనగిరి ఆర్డీఓగా నియమితులయ్యారు. సోమవారం సాయంత్రం ఆయన బాధ్యతలు స్వీకరించారు. కాగా బదిలీపై వెళ్తున్న అమరేందర్ 16 నెలల పాటు భువనగిరి ఆర్డీఓగా విధులు నిర్వర్తించారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ భువనగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా పనిచేశారు.

నూతన కలెక్టర్.. బేతవోలువాసి

యాదాద్రి జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వచ్చిన హనుమంతరావుది సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం బేతవోలు గ్రామం. ఆయన రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్‌గా, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్‌గా, సచివాలయ ఎక్స్ అఫీషియో కార్యదర్శిగా, సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్‌గా విధులు నిర్వర్తించారు.

పాలనపై జెండగే మార్క్

హనుమంతు కె.జెండగే 2023 అక్టోబర్ 13న కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆ తరువాత వరుసగా జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ, పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించారు. పోలింగ్ శాతంలో జిల్లాను రాష్ట్రస్థాయిలో నంబర్‌వన్ స్థానంలో నిలిపేందుకు యంత్రాంగంతో కలిసి కృషి చేశారు. ఏడాది కాలంలో కలెక్టర్‌గా పాలనపై తనదైన ముద్రవేశారు. ప్రధానంగా విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. పాఠశాలలు, వసతి గృహాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిరంతర తనిఖీలు నిర్వహించి గాడిన పెట్టే ప్రయత్నం చేశారు.

నల్లగొండ కలెక్టర్‌గా ఇలా త్రిపాఠీ

సాక్షి ప్రతినిధి, నల్లగొండ : నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో టూరిజం డైరెక్టర్‌గా పనిచేస్తున్న, 2017 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఇలా త్రిపాఠీ నియమితులయ్యారు. త్రిపాఠీ గతంలో ములుగు జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేశారు. అదే విధంగా అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, డీఆర్‌ఓ రాజ్యలక్ష్మి కూడా బదిలీ అయ్యారు. సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బీఎస్ లత కూడా ఎనిమిది నెలలకే స్థానచలనం కలిగింది.

వచ్చేవారు వీరే..

పోస్టింగ్ కోసం వెయిటింగ్‌లో ఉన్న డిప్యూటీ కలెక్టర్ రమణారెడ్డిని దేవరకొండ ఆర్డీఓగా, హెచ్ఎండీఏ, ఓఆర్ఆర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వద్ద పీఏగా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ వై.అశోక్‌రెడ్డిని నల్లగొండ ఆర్డీఓగా బదిలీ చేశారు. పోస్టింగ్ కోసం వెయిటింగ్‌లో ఉన్న డిప్యూటీ కలెక్టర్ జె.వెంకటేశ్వర్లును నల్లగొండలోని ఎల్ఏ విభాగం ఎస్‌డీసీగా బదిలీ చేశారు. జగిత్యాల అదనపు కలెక్టర్‌గా (రెవెన్యూ) పనిచేస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాంబాబును సూర్యాపేట అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా వచ్చారు.

వినతులిచ్చి.. పరిష్కారం కోరి

- ప్రజావాణిలో 35 అర్జీలు
- అధికంగా రెవెన్యూ సమస్యలపైనే..



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హనుమంతు కె.జెండగే, అదనపు కలెక్టర్లు, జెడ్పీ సీఈఓ

భువనగిరిటౌన్ : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పలువురు బాధితులు తమ సమస్యలపై వినతులు అందజేశారు. పరిష్కారం చూపాలని అధికారులను వేడుకున్నారు. కలెక్టర్ హనుమంతు కె.జెండగే, అదనపు కలెక్టర్లు బెన్‌షాలోమ్, గంగాధర్, జెడ్పీ సీఈఓ శోభారాణి, కలెక్టరేట్ ఏఓ జగన్‌మోహన్ ప్రసాద్, ఇతర జిల్లా అధికారులు బాధితుల నుంచి వినతులను స్వీకరించారు. అర్జీలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలని కలెక్టర్ సూచించారు. కాగా మొత్తం 35 అర్జీలు రాగా అందులో అత్యధికంగా రెవెన్యూ సమస్యలకు సంబంధించి 26 వినతులు ఉన్నాయి.

వినతులు ఇలా..

- యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామ రెవెన్యూ సర్వే నంబర్ 64లోని ప్రభుత్వ భూమిలో మెడికల్ కళాశాల భవనాలను త్వరగా పూర్తిచేసి వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇక్కడే ఎంబీబీఎస్ తరగతులు నిర్వహించాలని కర్రె చంద్రశేఖర్, వద్దు మల్లేష్, గోపి విజయ్ కోరారు.
- అర్హులందరికీ రూ.2లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజయ్య, సహాయ కార్యదర్శి దయాకర్‌రెడ్డి, నాయకులు యాదగిరి యాదవరెడ్డి, యాదిరెడ్డి విన్నవించారు.
- స్పెషల్ ఫీజు పేరుతో విద్యార్థుల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్న ఆలేరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్, డీవైఎఫ్ఐ ఆలేరు పట్టణ కార్యదర్శి విప్లవ్‌కుమార్ విన్నవించారు.
- అమ్మ ఆదర్శ పాఠశాలలో ఎస్టిమేషన్ లేకుండా హెచ్ఎం సూచన మేరకు పనులు చేశానని, ఇంకా వర్క్ ఉందని నన్ను హెచ్ఎం ఇబ్బందులకు గురిచేస్తున్నారని కాంట్రాక్ట్ మహేందర్ ఫిర్యాదు చేశారు.
- మోటకొండూర్ మండలం సికిందర్‌నగర్‌ని సర్వే నంబర్ 533బీలో నాలుగు ఎకరాల గ్రామ కంఠంను తప్పుడు పొతి చేశారని, వెంటనే రద్దు చేయాలని గ్రామస్తులు వినతపత్రం అందజేశారు.

చెయ్యి లేదు.. పింఛన్ ఇప్పించండి



ప్రజావాణికి వస్తున్న శ్రీనివాస్

పొలం పనులు చేస్తుండగా విద్యుదాఘాతంతో చేయి కాలిపోయింది. దీంతో చేయిని వైద్యులు పూర్తిగా తీసేశారు. ఐదేళ్ల క్రితం పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నా. ఎంపీడీఓ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు స్పందించడం లేదు. 85 శాతం వికలత్వం ఉన్నట్లు డాక్టర్లు సదరం సర్టిఫికెట్‌లో వేశారు. పింఛన్ ఇచ్చి ఆదుకోవాలని యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరుకు చెందిన శ్రీనివాస్ ప్రజావాణికి వచ్చి కలెక్టర్‌ను వేడుకున్నారు.

నా మనవడిని ఆదుకోవాలి



గణేష్‌ను ప్రజావాణికి తీసుకువస్తున్న రాజయ్య

యాదగిరిగుట్ట మండలం చిన్నకందుకూర్‌కు చెందిన నమిలే గణేష్‌కు చిన్నప్పటి నుంచి మానసిక స్థితి సరిగా లేదు. సరిగా నడవలేదు. దీంతో తల్లిదండ్రులు వద్దనుకుని గణేష్‌ను అతని తాత రాజయ్య వద్ద వదిలి వెళ్లారు. గణేష్‌కు పింఛన్ మంజూరు చేయాలని రాజయ్య ఐదేళ్ల నుంచి పలుమార్లు దరఖాస్తు చేసినా రాలేదు. వృద్ధాప్యంలో ఉన్న తమకు చేతకావడం లేదని, గణేష్‌ను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని రాజయ్య ప్రజావాణికి వచ్చి కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశాడు.

అవార్డు ఎంక్వైరీ సమావేశం వెలవెల



ధర్నా చేస్తున్న తుక్కాపురం బాధిత రైతులు



రైతులు రాకపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

- తుక్కాపురం నిర్వాసితులతో సమావేశం
- మూకుమ్మడిగా బహిష్కరించిన రైతులు

భువనగిరి : రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ కోసం భువనగిరి ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం తుక్కాపురం రెవెన్యూ గ్రామ నిర్వాసితులతో ఏర్పాటు చేసిన అవార్డు ఎంక్వైరీకి ఒక్క రైతు కూడా హాజరు కాలేదు. 91.50 ఎకరాల అవార్డు ఎంక్వైరీ కోసం 37 మంది రైతులు హాజరుకావాల్సి ఉంది. రీజినల్ రింగ్ రోడ్డుకు భూములు ఇవ్వబోమని, అలైన్‌మెంట్ మార్చాల్సిందేనని రైతులు పట్టుబడుతున్నారు. ఈ క్రమంలో అవార్డు ఎంక్వైరీని బహిష్కరించి ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. రైతులు ఎవ్వరూ హాజరుకాకపోవడంతో కుర్చీలు ఖాళీగా ఉండిపోయాయి. ధర్నాలో బాధిత రైతులు పాండు, సంజీవరెడ్డి, అర్జున్‌రెడ్డి, అంజిరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక స్వావలంబన సాధించాలి



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న డీఆర్‌డీఓ నాగిరెడ్డి

బీబీనగర్: మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని డీఆర్‌డీఓ నాగిరెడ్డి సూచించారు. బీబీనగర్ మండలంలోని మహిళా సంఘాలకు స్వయం ఉపాధికింద మంజూరైన 2 కోట్ల రూపాయలకు చెందిన చెక్కులను సోమవారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. రుణాలు పొందిన మహిళలు గేదెలు, కోళ్లఫారాలు ఇతర యూనిట్లు ఏర్పాటు చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ హరినాథ్, మేనేజర్ కిరణ్‌కుమార్, డీపీఎం ఆనంద్, ఏపీఎం శ్రీనివాస్, ఫీల్డ్ అఫీసర్ పనీంద్ర, సీసీలు మల్లేశం, నర్మద, శ్రీలత, ఎమ్ఎస్‌ఏ స్వప్న పాల్గొన్నారు.

వయోజనులందరికీ విద్య

- ప్రతి ఒక్కరినీ విద్యావంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- నేటినుంచి నిరక్షరాస్యుల గుర్తింపు
- 2019 లెక్కల ప్రకారం జిల్లాలో 18,085 మంది నిరక్షరాస్యులు



భువనగిరి : వయోజన విద్యలో భాగంగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం(ఎన్ఐఎల్‌పీ) పేరుతో నిరక్షరాస్యుల గుర్తింపు సర్వేకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా సోమవారం జిల్లాలోని ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులతో వర్చువల్ విధానంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. గతంలో సాక్షరత భారత్ పేరుతో నిరక్షరాస్యులను విద్యావంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమం నిర్వహించగా.. దాన్ని 2014లో రద్దు చేశారు. ప్రస్తుతం నవ భారత సాక్షరత పేరుతో సర్వే చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏడు శాఖల సమన్వయంతో సర్వే చేపట్టనున్నారు.

14నుంచి 45 ఏళ్ల లోపు వారు.. 2019లో చేసిన సర్వే ప్రకారం జిల్లాలో 18,085 మంది నిరక్షరాస్యులు ఉన్నారు. మంగళవారం నుంచి చేపట్టనున్న సర్వేలో 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగిన వారిని పరిగణలోకి తీసుకోనున్నారు. ఇందుకోసం జిల్లాలో 158 ప్రభుత్వ జిల్లా పరిషత్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సూపర్‌వైజర్లుగా ఎంపిక చేశారు. వీరితో పాటు ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటారు. అలాగే 478 మంది అంగన్‌వాడీ టీచర్ల సహకారం తీసుకుంటారు. అవసరమైతే స్కూల్స్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సహకారం కూడా తీసుకోనున్నారు. నవంబర్ 2వ తేదీ వరకు సర్వే చేయాల్సి ఉంది.

ప్రతి ఐదుగురికి ఒక వలంటీర్

సర్వే పూర్తయిన అనంతరం నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమం మొదలుకానుంది. ఇందుకోసం ప్రతి ఐదుగురు నిరక్షరాస్యులకు ఒక వలంటీర్‌ను నియమించనున్నారు. ఇందులో 7 నుంచి 9వ తరతగతి చదువుతున్న విద్యార్థులు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎన్జీఓస్, ఉపాధికూలీల్లో చదువుకున్న వారు, స్వచ్ఛందంగా ముందుకు వచ్చే విద్యావంతులను వలంటీర్లుగా తీసుకోనున్నారు. ఈ కార్యక్రమానికి చైర్మన్‌గా కలెక్టర్, కన్వీనర్‌గా డీఈఓతో పాటు ప్రోగ్రాం ఆఫీసర్ ఉంటారు.

ఐదు రోజుల్లో సర్వే పూర్తి

నిరక్షరాస్యుల గుర్తింపు సర్వే మంగళవారం మొదలై నవంబర్ 2వ తేదీ వరకు కొనసాగుతుంది. సర్వే పూర్తికాగానే నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించిన నవ భారత సాక్షరత కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం. వంద శాతం అక్షరాస్యతే లక్ష్యంగా కేంద్రం ప్రభుత్వం న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం (ఎన్ఐఎల్‌సీ) కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి ఒక్కరూ సహకరించాలి.

–సత్యనారాయణ, డీఈఓ

మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపర్చుకోవాలి

- జిల్లా చేనేత,జౌళి శాఖ డీఓ శ్రీనివాస్



అవగాహన కల్పిస్తున్న చేనేత, జౌళి శాఖ అధికారి శ్రీనివాస్

భూదాన్‌పోచంపల్లి : చేనేత వ్యాపారులు మార్కెటింగ్ అవకాశాలను మరింత మెరుగుపర్చుకోవాలని సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ (ఎంఎస్ఎంఈ) అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.సుమతి, జిల్లా చేనేత,జౌళి శాఖ డీఓ శ్రీనివాస్ సూచించారు. సోమవారం భూదాన్‌పోచంపల్లిలోని చేనేత డైహౌజ్‌లో ఎంఎస్ఎంఈ, పద్మశాలి యువజన సంఘం సంయుక్తంగా చేనేత కార్మికులు, మాస్టర్ వీవర్లకు వ్యాపార స్థాపనపై నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలను మార్కెటింగ్ చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం చేనేత కార్మికులు, వ్యాపారుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డివిజన్ సూపరింటెండెంట్ రఘునాథస్వామి, తెలంగాణ చాప్టర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ ప్రతినిధి కులకర్ణి, డిప్యూటీ డైరెక్టర్ కామర్స్ ఎక్స్‌పోర్ట్ సుధీన్ పాల్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవీందర్, పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, టై అండ్‌డై అసోషియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, చేనేతకార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, మెరుగు శశికళ, రాము తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
యాదాద్రి భువనగిరి

మంగళవారం | 29 | అక్టోబర్ | 2024



బుద్ధవనం సందర్శన
నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని వివిధ బౌద్ధవిహారాలకు చెందిన బౌద్ధ గురువులు సోమవారం సందర్శించారు. - 10లో



డిగ్రీ సీట్లు ఖాళీ
ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 62 డిగ్రీ కళాశాలల్లో ఈ విద్యా సంవత్సరం పెద్ద సంఖ్యలో సీట్లు ఖాళీగా ఉన్నాయి. - 10లో



ధాన్యం కొనుగోళ్లలో జాప్యం
వరి కోతలు మొదలై నెల రోజులు గడుస్తున్నా జిల్లాలోని పలుచోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. - 11లో

న్యూస్‌రీల్

4న ఉమ్మడి జిల్లాలో బీసీ కమిషన్ పర్యటన

భువనగిరిటౌన్ : రాష్ట్ర బీసీ కమిషన్ నవంబర్ 4వ తేదీన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పర్యటించనుందని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి యాదయ్య తెలిపారు. సోమవారం బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సంచార జాతుల (ఎంబీసీ) కులాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన బీసీ కమిషన్ పర్యటన వివరాలు వెల్లడించారు. బీసీ కమిషన్ పర్యటనలో వివిధ బీసీ కులాల రాష్ట్ర అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు పాల్గొని సమస్యలపై రాతపూర్వకంగా విన్నవించాలని సూచించారు. ఈ సందర్భంగా బీసీ కులాల ప్రతినిధులు పలు సమస్యలపై యాదయ్యకు వినతిపత్రం అందజేశారు.

సాయిధామం సేవలు భేష్



గోశాలను సందర్శించిన హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్‌పర్సన్ విజయ భారతి

బొమ్మలరామారం : మండలంలోని సాయిధామం ఆశ్రమాన్ని సోమవారం జాతీయ మానవ హక్కుల కమిషన్ సాయిధామం ఆశ్రమ నిర్వాహకులు చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు బాగున్నాయని జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ విజయ భారతి కొనియాడారు. బొమ్మలరామారం మండలంలోని పెద్ద పర్వతాపూర్‌లో గల సాయిధామం ఆశ్రమాన్ని సోమవారం ఆమె సందర్శించారు.ఆశ్రమంలోని గోశాల, ఆలయాలు, సాధకులు అవాసాలను పరిశీలించారు.దాతల సహకారంతో పదవ తరగతి వరకు ఉచితంగా ఇంగ్లిష్ మీడియం స్కూల్ నిర్వహించడం గొప్ప విషయమన్నారు. నాణ్యమైన ఉచిత విద్య, ఆధ్యాత్మిక చింతన, ఉచిత యోగ శిక్షణ అందజేస్తున్న ఆశ్రమ పీఠాధిపతి రామానంద ప్రభూజీని అభినందించారు. ఆశ్రమ అభివృద్ధికి తనవంతు సహాయ, సహకారం అందజేస్తానన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



సతీష్‌కుమార్ సతీమణి పూజితకు బాండ్ అందజేస్తున్న బాల్యమిత్రులు

రామన్నపేట : నిజమైన స్నేహానికి నిదర్శనంగా నిలిచారు.. రామన్నపేటకు చెందిన 1997–98 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు. తమ బాల్య స్నేహితుడు నల్ల సతీష్‌కుమార్ జూన్ 22న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతనికి భార్య, ఐదు సంవత్సరాల కుమారుడు ఉన్నారు. స్నేహితుని కుటుంబం ఆపదలో ఉన్న విషయం తెలుసుకున్న పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు రూ.3లక్షలు సేకరించారు. సతీష్‌కుమార్ కుమారుడు అయాన్స్ పేరున బ్యాంకులో డిపాజిట్ చేశారు. ఇందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని సోమవారం సతీష్ భార్య పూజితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం పాండు, గంజి శశిధర్, ఎమ్మె మల్లేష్, చింతకుంట్ల రాజు, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

రంగాపూర్ వాసికి అంబేద్కర్ నేషనల్ అవార్డు



నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న మైలారం జంగయ్య

బొమ్మలరామారం : మండలంలోని రంగాపూర్‌కు చెందిన ప్రజా ఉద్యమకారుడు మైలారం జంగయ్యకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్నారు.హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగిన బహుజన సాహిత్య అకాడమి రాష్ట్రస్థాయిక కాన్ఫరెన్స్‌లో సినీగేయ రచయిత మల్లిక్, అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటాలకు గుర్తింపుగా అవార్డు దక్కినట్లు జంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్‌ఐ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు ఎం.ఎం గౌతమ్, నీలిపాక ఫణికుమార్, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు వెంకాయమ్మ, మామిడాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవమూర్తులకు హారతినిస్తున్న ప్రధానార్చకుడు



శివాలయంలో పూజలు చేస్తున్న అర్చకుడు

నృసింహుడికి లక్ష పుష్పార్చన

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సోమవారం ఏకాదశిని పురస్కరించుకుని లక్షపుష్పార్చన పూజలు నేత్రపర్వంగా చేపట్టారు. వేకువజామున సుప్రభాత సేవతో స్వయంభూలను మేల్కొలిపిన అర్చకులు నిజాభిషేకం, సహస్రనామార్చనలు జరిపించారు. అలాగే వివిధ రకాల పూలతో స్వామి, అమ్మవారికి పుష్పార్చన చేశారు. ఈ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఇక ప్రధానాలయ ముఖ మండపం, ప్రాకార మండపంలో శ్రీసుదర్శన నారసింహహోమం, గజవాహన సేవ, నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, స్వామి, అమ్మవారి జోడు సేవోత్సవం ఘనంగా నిర్వహించారు. అదే విధంగా శ్రీపర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో రుద్రాభిషేకం, బిల్వార్చన తదితర పూజలు చేపట్టారు.

ఎవరెస్ట్ అధిరోహకుడికి సన్మానం



గోశిక సంపత్‌కుమార్‌ను సన్మానిస్తున్న స్నేహితులు

చౌటుప్పల్ : ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించిన చౌటుప్పల్‌కు చెందిన గోశిక సంపత్‌కుమార్‌ను సోమవారం 1992–93 బ్యాచ్ టెన్త్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సంపత్‌కుమార్ చిన్న వయసులోనే ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. యువకుడి తల్లిదండ్రులు బాలరాజు–మాధవి దంపతులను సైతం సత్కరించారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త గోశిక అంజయ్య, బాల్యం వెంకటాచలపతి, ముత్యాల హనుమంతరెడ్డి, పెద్ది కృష్ణ, బడుగు బాలరాజు, గోశిక విఠలేశ్వర్, చింతల బాలకృష్ణారెడ్డి, బడుగు మోహన్ బాబు, పాశం నాగరాజు, వనం భాస్కర్, బడుగు జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌గా హనుమంతరావు

హనుమంతు కె.జెండగే బదిలీ.. విధుల్లో చేరిన నూతన కలెక్టర్

- రెవెన్యూ అదనపు కలెక్టర్, భువనగిరి ఆర్డీఓకూ స్థానచలనం
- త్వరలో మరికొందరు అధికారులు..
- బదిలీలపై జోరుగా చర్చ

సాక్షి, యాదాద్రి : జిల్లా కలెక్టర్‌గా మంత్రిప్రగడ హనుమంతరావు నియమితులయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం 11 మంది కలెక్టర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. అందులో భాగంగా యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే బదిలీ అయ్యారు. సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్‌గా పనిచేస్తున్న హనుమంతరావును యాదాద్రి కలెక్టర్‌గా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అదే రోజు సాయంత్రం ఆయన బాధ్యతలు చేపట్టారు. హనుమంతు కె.జెండగేతో పాటు అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్, భువనగిరి ఆర్డీఓ అమరేందర్ కూడా బదిలీ అయ్యారు. జిల్లాలో ఒకే రోజు ముగ్గురు ఉన్నతస్థాయి అధికారులు బదిలీ కావడం చర్చనీయాంశమైంది. త్వరలో మరికొందరు అధికారులు బదిలీ కానున్నట్లు తెలుస్తోంది.

ఎమ్మెల్యేల విజ్ఞప్తి మేరకేనా!

ఈ బదిలీలు రాజకీయ ఒత్తిళ్లతో జరిగాయా.. వారి సొంత ఆప్షన్లా?, లేదంటే ప్రభుత్వపరంగా మరేమైనా కారణాలు ఉన్నాయా? అన్న చర్చ సాగుతోంది. జిల్లాలోని పలువురు ఉన్నతాధికారులు పనుల నిర్వహణ, సమస్యల పరిష్కారంలో వేగంగా స్పందించడం లేదని, వారిని బదిలీ చేయాలని జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కూడా కలిసి బదిలీలు చేయాలని కోరినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే తాజా బదిలీలు జరిగాయన్న చర్చ నడుస్తోంది. ఇదిలా ఉండగా రెవెన్యూ శాఖలో మరికొందరు అధికారుల బదిలీలు కూడా ఉంటాయని ఓ ప్రజాప్రతినిధి సాక్షితో చెప్పారు.



నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ఎం.హనుమంతరావు

రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా వీరారెడ్డి

రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా పి.బెన్‌షాలోమ్ జిల్లాలో ఏడు నెలలకు పైగా పనిచేశారు. 2024 మార్చి 17న ఆయన విధుల్లో చేరారు. రెండు రోజుల పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గానూ విధులు నిర్వర్తించారు. బెన్‌షాలోమ్ స్థానంలో హెచ్‌ఎండీఏ హైదరాబాద్‌లో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ జి.వీరారెడ్డి బదిలీపై వస్తున్నారు. వీరారెడ్డి గతంలో యాదాద్రి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా పనిచేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా పని చేశారు.



నూతన కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతిస్తున్న హనుమంతు కె.జెండగే

ఆర్డీఓగా కృష్ణారెడ్డి బాధ్యతల స్వీకరణ

మేడ్చల్ మల్కాజిగిరి వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ (డీడబ్ల్యూఓ) జిల్లా అధికారిగా పని చేస్తున్న కృష్ణారెడ్డి భువనగిరి ఆర్డీఓగా నియమితులయ్యారు. సోమవారం సాయంత్రం ఆయన బాధ్యతలు స్వీకరించారు. కాగా బదిలీపై వెళ్తున్న అమరేందర్ 16 నెలల పాటు భువనగిరి ఆర్డీఓగా విధులు నిర్వర్తించారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ భువనగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా పనిచేశారు.

నూతన కలెక్టర్.. బేతవోలువాసి

యాదాద్రి జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వచ్చిన హనుమంతరావుది సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం బేతవోలు గ్రామం. ఆయన రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్‌గా, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్‌గా, సచివాలయ ఎక్స్ అఫీషియో కార్యదర్శిగా, సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్‌గా విధులు నిర్వర్తించారు.

పాలనపై జెండగే మార్క్

హనుమంతు కె.జెండగే 2023 అక్టోబర్ 13న కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆ తరువాత వరుసగా జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ, పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించారు. పోలింగ్ శాతంలో జిల్లాను రాష్ట్రస్థాయిలో నంబర్‌వన్ స్థానంలో నిలిపేందుకు యంత్రాంగంతో కలిసి కృషి చేశారు. ఏడాది కాలంలో కలెక్టర్‌గా పాలనపై తనదైన ముద్రవేశారు. ప్రధానంగా విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. పాఠశాలలు, వసతి గృహాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిరంతర తనిఖీలు నిర్వహించి గాడిన పెట్టే ప్రయత్నం చేశారు.

నల్లగొండ కలెక్టర్‌గా ఇలా త్రిపాఠీ

సాక్షి ప్రతినిధి, నల్లగొండ : నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో టూరిజం డైరెక్టర్‌గా పనిచేస్తున్న, 2017 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఇలా త్రిపాఠీ నియమితులయ్యారు. త్రిపాఠీ గతంలో ములుగు జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేశారు. అదే విధంగా అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, డీఆర్‌ఓ రాజ్యలక్ష్మి కూడా బదిలీ అయ్యారు. సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బీఎస్ లత కూడా ఎనిమిది నెలలకే స్థానచలనం కలిగింది.

నల్లగొండ, సూర్యాపేటకు వచ్చేవారు వీరే..

పోస్టింగ్ కోసం వెయిటింగ్‌లో ఉన్న డిప్యూటీ కలెక్టర్ రమణారెడ్డిని దేవరకొండ ఆర్డీఓగా, హెచ్ఎండీఏ, ఓఆర్ఆర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వద్ద పీఏగా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ వై.అశోక్‌రెడ్డిని నల్లగొండ ఆర్డీఓగా బదిలీ చేశారు. పోస్టింగ్ కోసం వెయిటింగ్‌లో ఉన్న డిప్యూటీ కలెక్టర్ జె.వెంకటేశ్వర్లును నల్లగొండలోని ఎల్‌ఏ విభాగం ఎస్‌డీసీగా బదిలీ చేశారు. జగిత్యాల అదనపు కలెక్టర్‌గా (రెవెన్యూ) పనిచేస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాంబాబును సూర్యాపేట అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా వచ్చారు.

వినతులిచ్చి.. పరిష్కారం కోరి

- ప్రజావాణిలో 35 అర్జీలు
- అధికంగా రెవెన్యూ సమస్యలపైనే..



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హనుమంతు కె.జెండగే, అదనపు కలెక్టర్లు, జెడ్పీ సీఈఓ

భువనగిరిటౌన్ : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పలువురు బాధితులు తమ సమస్యలపై వినతులు అందజేశారు. పరిష్కారం చూపాలని అధికారులను వేడుకున్నారు. కలెక్టర్ హనుమంతు కె.జెండగే, అదనపు కలెక్టర్లు బెన్‌షాలోమ్, గంగాధర్, జెడ్పీ సీఈఓ శోభారాణి, కలెక్టరేట్ ఏఓ జగన్‌మోహన్ ప్రసాద్, ఇతర జిల్లా అధికారులు బాధితుల నుంచి వినతులను స్వీకరించారు. అర్జీలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలని కలెక్టర్ సూచించారు. కాగా మొత్తం 35 అర్జీలు రాగా అందులో అత్యధికంగా రెవెన్యూ సమస్యలకు సంబంధించి 26 వినతులు ఉన్నాయి.

వినతులు ఇలా..

- యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామ రెవెన్యూ సర్వే నంబర్ 64లోని ప్రభుత్వ భూమిలో మెడికల్ కళాశాల భవనాలను త్వరగా పూర్తిచేసి వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇక్కడే ఎంబీబీఎస్ తరగతులు నిర్వహించాలని కర్రె చంద్రశేఖర్, వద్దు మల్లేష్, గోపి విజయ్ కోరారు.
- అర్హులందరికీ రూ.2లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజయ్య, సహాయ కార్యదర్శి దయాకర్‌రెడ్డి, నాయకులు యాదగిరి యాదవరెడ్డి, యాదిరెడ్డి విన్నవించారు.
- స్పెషల్ ఫీజు పేరుతో విద్యార్థుల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్న ఆలేరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్, డీవైఎఫ్‌ఐ ఆలేరు పట్టణ కార్యదర్శి విప్లవ్‌కుమార్ విన్నవించారు.
- అమ్మ ఆదర్శ పాఠశాలలో ఎస్టిమేషన్ లేకుండా హెచ్‌ఎం సూచన మేరకు పనులు చేశానని, ఇంకా వర్క్ ఉందని నన్ను హెచ్‌ఎం ఇబ్బందులకు గురి చేస్తున్నారని కాంట్రాక్ట్ మహేందర్ ఫిర్యాదు చేశారు.
- మోటకొండూర్ మండలం సికిందర్‌నగర్‌ని సర్వే నంబర్ 533బీలో నాలుగు ఎకరాల గ్రామ కంఠంను తప్పుడు పోతి చేశారని, వెంటనే రద్దు చేయాలని గ్రామస్తులు వినతపత్రం అందజేశారు.

చెయ్యి లేదు.. పింఛన్ ఇప్పించండి



ప్రజావాణికి వస్తున్న శ్రీనివాస్

పొలం పనులు చేస్తుండగా విద్యుదాఘాతంతో చేయి కాలిపోయింది. దీంతో చేయిని వైద్యులు పూర్తిగా తీసేశారు. ఐదేళ్ల క్రితం పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నా. ఎంపీడీఓ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు స్పందించడం లేదు. 85 శాతం వికలత్వం ఉన్నట్లు డాక్టర్లు సదరం సర్టిఫికెట్‌లో వేశారు. పింఛన్ ఇచ్చి ఆదుకోవాలని యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరుకు చెందిన శ్రీనివాస్ ప్రజావాణికి వచ్చి కలెక్టర్‌ను వేడుకున్నారు.

నా మనవడిని ఆదుకోవాలి



గణేష్‌ను ప్రజావాణికి తీసుకువస్తున్న రాజయ్య

యాదగిరిగుట్ట మండలం చిన్నకందుకూర్‌కు చెందిన నమిలే గణేష్‌కు చిన్నప్పటి నుంచి మానసికస్థితి సరిగా లేదు. సరిగా నడవలేదు. దీంతో తల్లిదండ్రులు వద్దనుకుని గణేష్‌ను అతని తాత రాజయ్య వద్ద వదిలి వెళ్లారు. గణేష్‌కు పింఛన్ మంజూరు చేయాలని రాజయ్య ఐదేళ్ల నుంచి పలుమార్లు దరఖాస్తు చేసినా రాలేదు. వృద్ధాప్యంలో ఉన్న తమకు చేత కావడం లేదని, గణేష్‌ను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని రాజయ్య ప్రజావాణికి వచ్చి కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశాడు.

అవార్డు ఎంక్వైరీ సమావేశం వెలవెల



ధర్నా చేస్తున్న తుక్కాపురం బాధిత రైతులు



రైతులు రాకపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

- తుక్కాపురం నిర్వాసితులతో సమావేశం
- మూకుమ్మడిగా బహిష్కరించిన రైతులు

భువనగిరి : రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ కోసం భువనగిరి ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం తుక్కాపురం రెవెన్యూ గ్రామ నిర్వాసితుల తో ఏర్పాటు చేసిన అవార్డు ఎంక్వైరీకి ఒక్క రైతు కూడా హాజరు కాలేదు. 91.50 ఎకరాల అవార్డు ఎంక్వైరీ కోసం 37 మంది రైతులు హాజరుకావల్సి ఉంది. రీజినల్ రింగ్ రోడ్డుకు భూములు ఇవ్వబోమని, అలైన్‌మెంట్ మార్చాల్సిందేనని రైతులు పట్టుబడుతున్నారు. ఈ క్రమంలో అవార్డు ఎంక్వైరీని బహిష్కరించి ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అవార్డు ఎంక్వైరీకి రైతులు ఎవ్వరూ హాజరుకాకపోవడంతో కుర్చీలు ఖాళీగా ఉండిపోయాయి. ధర్నాలో బాధిత రైతులు పాండు, సంజీవరెడ్డి, అర్జున్‌రెడ్డి, అంజిరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక స్వావలంబన సాధించాలి



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న డీఆర్‌డీఓ నాగిరెడ్డి

బీబీనగర్: మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని డీఆర్‌డీఓ నాగిరెడ్డి సూచించారు. బీబీనగర్ మండలంలోని మహిళా సంఘాలకు స్వయం ఉపాధికింద మంజూరైన 2 కోట్ల రూపాయలకు చెందిన చెక్కులను సోమవారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. రుణాలు పొందిన మహిళలు గేదెలు, కోళ్లఫారాలు ఇతర యూనిట్లు ఏర్పాటు చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ హరినాథ్, మేనేజర్ కిరణ్‌కుమార్, డీపీఎం ఆనంద్, ఏపీఎం శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ పనీంద్ర, సీసీలు మల్లేశం, నర్మద, శ్రీలత, ఎమ్ఎస్‌ఏ స్వప్న పాల్గొన్నారు.

వయోజనులందరికీ విద్య

- ప్రతి ఒక్కరినీ విద్యావంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- నేటినుంచి నిరక్షరాస్యుల గుర్తింపు
- 2019 లెక్కల ప్రకారం జిల్లాలో 18,085 మంది నిరక్షరాస్యులు



భువనగిరి : వయోజన విద్యలో భాగంగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం(ఎన్ఐఎల్‌పీ) పేరుతో నిరక్షరాస్యుల గుర్తింపు సర్వేకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా సోమవారం జిల్లాలోని ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులతో వర్చువల్ విధానంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. గతంలో సాక్షరత భారత్ పేరుతో నిరక్షరాస్యులను విద్యావంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమం నిర్వహించగా.. దాన్ని 2014లో రద్దు చేశారు. ప్రస్తుతం నవ భారత సాక్షరత పేరుతో సర్వే చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏడు శాఖల సమన్వయంతో సర్వే చేపట్టనున్నారు.

14నుంచి 45 ఏళ్లు లోపు వారు.. 2019లో చేసిన సర్వే ప్రకారం జిల్లాలో 18,085 మంది నిరక్షరాస్యులు ఉన్నారు. మంగళవారం నుంచి చేపట్టనున్న సర్వేలో 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగిన వారిని పరిగణలోకి తీసుకోనున్నారు. ఇందుకోసం జిల్లాలో 158 ప్రభుత్వ జిల్లా పరిషత్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సూపర్‌వైజర్లగా ఎంపిక చేశారు. వీరితో పాటు ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటారు. అలాగే 478 మంది అంగన్‌వాడీ టీచర్ల సహకారం తీసుకుంటారు. అవసరమైతే స్కూల్స్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సహకారం కూడా తీసుకోనున్నారు. నవంబర్ 2వ తేదీ వరకు సర్వే చేయాల్సి ఉంది.

ప్రతి ఐదుగురు నిరక్షరాస్యులకు ఒక వలంటీర్

సర్వే పూర్తయిన అనంతరం నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమం మొదలుకానుంది. ఇందుకోసం ప్రతి ఐదుగురు నిరక్షరాస్యులకు ఒక వలంటీర్‌ను నియమించనున్నారు. ఇందులో 7 నుంచి 9వ తరతగతి చదువుతున్న విద్యార్థులు, ఆశ కార్యకర్తలు, ఏఎస్‌ఎంలు, ఎన్జీఓస్, ఉపాధికూలీల్లో చదువుకున్న వారు, స్వచ్ఛందంగా ముందుకు వచ్చే విద్యావంతులను వలంటీర్లుగా తీసుకోనున్నారు. ఈ కార్యక్రమానికి చైర్మన్‌గా కలెక్టర్, కన్వీనర్‌గా డీఈఓతో పాటు ప్రోగ్రాం ఆఫీసర్ ఉంటారు.

ఐదు రోజుల్లో సర్వే పూర్తి

నిరక్షరాస్యుల గుర్తింపు సర్వే మంగళవారం మొదలై నవంబర్ 2వ తేదీ వరకు కొనసాగుతుంది. సర్వే పూర్తికాగానే నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించిన నవ భారత సాక్షరత కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం. వంద శాతం అక్షరాస్యతే లక్ష్యంగా కేంద్రం ప్రభుత్వం న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం (ఎన్ఐఎల్‌సీ) కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి ఒక్కరూ సహకరించాలి.

–సత్యనారాయణ, డీఈఓ

మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపర్చుకోవాలి

- జిల్లా చేనేత,జౌళి శాఖ డీఓ శ్రీనివాస్



అవగాహన కల్పిస్తున్న చేనేత, జౌళి శాఖ అధికారి శ్రీనివాస్

భూదాన్‌పోచంపల్లి : చేనేత వ్యాపారులు మార్కెటింగ్ అవకాశాలను మరింత మెరుగుపర్చుకోవాలని సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ (ఎంఎస్ఎంఈ) అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.సుమతి, జిల్లా చేనేత,జౌళి శాఖ డీఓ శ్రీనివాస్ సూచించారు. సోమవారం భూదాన్‌పోచంపల్లిలోని చేనేత డైహౌజ్‌లో ఎంఎస్ఎంఈ, పద్మశాలి యువజన సంఘం సంయుక్తంగా చేనేత కార్మికులు, మాస్టర్ వీవర్లకు వ్యాపార స్థాపనపై నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలను మార్కెటింగ్ చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం చేనేత కార్మికులు, వ్యాపారుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డివిజన్ సూపరింటెండెంట్ రఘునాథస్వామి, తెలంగాణ చాప్టర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ ప్రతినిధి కులకర్ణి, డిప్యూటీ డైరెక్టర్ కామర్స్ ఎక్స్‌పోర్ట్ సుధీన్ పాల్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవీందర్, పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, టై అండ్‌డై అసోషియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, చేనేతకార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, మెరుగు శశికళ, రాము తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

లారీ కింద పడి వ్యక్తి మృతి

కేతేపల్లి: ప్రమాదశవాత్తు లారీ కింద పడి వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన కేతేపల్లి మండలం చీకటిగూడెంలో ఆదివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లాకు చెందిన దిడ్డి మల్లేశం(53) ఐదేళ్ల క్రితం తన కుమార్తె గ్రామమైన కేతేపల్లి మండలం చీకటిగూడేనికి వలస వచ్చాడు. ఇదే గ్రామంలో విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారి వెంట గల లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయ పార్కింగ్ స్థలం వద్ద నైట్ వాచ్‌మన్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం రాత్రి విధులకు వెళ్లిన మల్లేశం లారీలు పార్కింగ్ చేసే స్థలం వద్ద మంచం వేసుకుని నిద్రించాడు. రాత్రి 11 గంటల సమయంలో లారీని పార్కింగ్ చేసేందుకు అక్కడకు వచ్చిన డ్రైవర్ నిర్లక్ష్యంగా లారీని రివర్స్ చేస్తూ మంచంలో నిద్రిస్తున్న మల్లేశం పైకి ఎక్కించాడు. తీవ్రంగా గాయపడిన మల్లేశం అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న కేతేపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శివతేజ తెలిపారు.

సాగర్ వెనుక జలాల్లో మునిగి వ్యక్తి మృతి


పాండు మృతదేహం

చందంపేట: నేరెడుగొమ్ము మండలంలోని వైజాక్ కాలనీలో సాగర్ వెనుక జలాల్లో మునిగి వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన సోమవారం జరిగింది. హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న కొమ్మెరి పాండు(25) సోమవారం వంద మందితో కలిసి బస్సులో విహారయాత్ర కోసం వైజాక్ కాలనీకి వచ్చారు. ఈ క్రమంలోనే సాగర్ వెనుక జలాల్లో స్నానం చేసేందుకు నీటిలో దిగిన పాండు నీట మునిగి మృతిచెందాడు. పోలీసులు పాండు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సతీష్ తెలిపారు.

డీసీపీఓను తొలగించాలని కలెక్టర్‌కు సిఫారసు

సాక్షి ,యాదాద్రి: భువనగిరిలోని బాలసదన్‌లో బాలికపై లైంగిక దాడి ఘటనను దాచిపెట్టిన డీసీపీఓను విధుల నుంచి తొలగించేందుకు రంగం సిద్ధమైంది. ఈ నెల 14న భువనగిరిలోని బాలసదన్‌లో బాలికపై లైంగిక దాడి జరిగినట్లు డీసీపీఓ, బాలసదన్ సూపరింటెండెంట్‌కు అదే రోజు తెలిసినా, ఆ విషయం బయటకు పొక్కకుండా వారం పాటు దాచిపెట్టారని వారిపై ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా బాలల పరిరక్షణ అధికారి సైదులు, బాలసదన్ సూపరింటెండెంట్ లలితను సస్పెండ్ చేయాలని పలువురు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బాలికకు జరిగిన అన్యాయాన్ని బయటకు రాకుండా అధికారులు ప్రయత్నించారని ఆరోపించారు. ఈ క్రమంలో సైదులుపై విచారణ జరిపిన అధికారులు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం నుంచి తొలగించాలని కలెక్టర్‌కు సిఫారసు చేసినట్లు సమాచారం.

డిగ్రీ కాలేజీల్లో సీట్లు ఖాళీ

- వివిధ కోర్సుల్లో సగానికి పైగా మిగులు
- డిగ్రీలో చేరేందుకు ఆసక్తి చూపని విద్యార్థులు
- ఏటేటా తగ్గుతున్న అడ్మిషన్లు
- ప్రశ్నార్థకంగా కళాశాలల భవిష్యత్



రామగిరి(నల్లగొండ) : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో డిగ్రీ కళాశాలల్లో భారీగా సీట్లు ఖాళీగా ఉన్నాయి. కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపించడం లేదు. ఏటేటా డిగ్రీలో చేరే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. రెగ్యులర్ డిగ్రీ విద్యపై ఆసక్తి పెంచేందుకు డేటా సైన్స్, కంప్యూటర్ సైన్స్, బిజినెస్ ఎనలైటిక్స్ వంటి కొత్త కోర్సులు ప్రవేశ పెట్టారు. విద్యార్థులు తమ ఇష్టమున్న సబ్జెక్టులను ఎంపిక చేసుకునేందుకు వీలుగా కొత్త విధానాన్ని ప్రవేశపెట్టినప్పటికీ అడ్మిషన్ల సంఖ్య పెరగడం లేదు. అడ్మిషన్లు తగ్గుతుండడంతో ప్రైవేట్ డిగ్రీ కళాశాలల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోంది.

ఉమ్మడి జిల్లాలో 62 కాలేజీలు..

దోస్త్ ద్వారా ఆన్‌లైన్ సర్వీసెస్ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 62 కాలేజీలు ఉండగా అందులో ప్రభుత్వ కాలేజీలు 8, అటానమస్ 3, ప్రైవేట్ ఎయిడెడ్ 2, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ 49 కాలేజీలు ఉన్నాయి. ప్రభుత్వ కాలేజీల్లో 2,940 సీట్లకు 1058 అడ్మిషన్లు, అటానమస్ కాలేజీల్లో 3,120కు 2,350, ఎయిడెడ్‌లో 1,260కు 597, ప్రైవేట్‌లో 16,800కు 5,185 సీట్లు నిండాయి. అన్ని కాలేజీల్లో 24,120 సీట్లను కేటాయించగా 9,190 సీట్లు భర్తీ కాగా 14,930 సీట్లు ఖాళీగా ఉన్నాయి. అంటే మొత్తంగా అన్ని కాలేజీల్లో కలిపి 60 శాతంకు పైగా సీట్లు ఖాళీగా ఉన్నాయి. ప్రైవేట్ కాలేజీల్లో 21 శాతం, ప్రభుత్వ కాలేజీల్లో 26 శాతం, ఎయిడెడ్ కాలేజీల్లో 48, అటానమస్ కాలేజీల్లో 76 శాతం అడ్మిషన్లు జరిగాయి.

బీఏ, బీకాంలో ఎక్కువగా..

డిగ్రీ బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులు అందుబాటులో ఉండగా.. బీకాం, బీఏ కోర్సుల్లో గరిష్ట స్థాయిలో అడ్మిషన్లు జరిగాయి. బీఎస్సీలో మాత్రం అడ్మిషన్లు తక్కువగా ఉన్నట్లు యూనివర్సిటీ అధికారులు చెబుతున్నారు. ఇంటర్ సైన్స్ కోర్సు ఉత్తీర్ణులైన విద్యార్థులు ఆ తర్వాత జేఈఈ మెయిన్స్, ఐఐటీ, ఎంసెట్ ఇంజనీరింగ్, ఫార్మసీ, నీట్ వైపు ఆసక్తి కనబర్చడం వల్ల డిగ్రీలో అడ్మిషన్ల సంఖ్య పడిపోయాయని వారి కళాశాల యాజమాన్యాలు పేర్కొంటున్నారు.

హైదరాబాద్‌కు వెళ్తున్నారు



ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండటం వల్ల హైదరాబాద్‌లో డిగ్రీ చదవడానికి ఆసక్తి చూపుతున్నారు. దీనివల్ల రూరల్ ప్రాంతాల్లో ఉన్నటువంటి డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు భారీగా తగ్గాయి. గవర్నమెంట్ కాలేజీల్లో సీట్ల సంఖ్య పెంచారు. దీంతో ప్రైవేట్ డిగ్రీ కళాశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.

– మారం నాగేందర్‌రెడ్డి, టీపీడీ పీఎంఏ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు

బీసీలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య

దేవరకొండ: బీసీలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఐకమత్యంగా ముందుకు వెళ్లాలని అన్నారు. బీసీలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా నిలదొక్కుకోవాలని పేర్కొన్నారు. చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా కులగణన జరిగినప్పుడే అణగారిన వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 14శాతం రిజర్వేషన్లు తగ్గించిందని, దీంతో బీసీలు రాజకీయంగా వెనుకబడ్డారని అన్నారు. తెలంగాణలో త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేయబోతుందని అన్నారు. సమావేశంలో నాయకులు ఎర్ర సత్యనారాయణ, నీలం వెంకటేష్, అంజి, మన్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, నల్లగాసు జాన్‌యాదవ్, సిరాజ్‌ఖాన్, దుడుకు లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

హక్కుల సాధనకు ఉద్యమించాలి..

కొండమల్లేపల్లి: హక్కుల సాధన కోసం బీసీలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. సోమవారం దేవరకొండలో బీసీల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనేందుకు వెళ్తున్న ఆయనకు కొండమల్లేపల్లిలో బీసీ సంఘాల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలంతా ఏకమై బీసీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, నాయకులు కుంభం శ్రీనివాస్‌గౌడ్, అబ్బనబోయిన శ్రీనివాస్‌యాదవ్, గుండెబోయిన లింగంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.


అభివాదం చేస్తున్న ఆర్. కృష్ణయ్య, ఎమ్మెల్యే బాలునాయక్, బీసీ సంఘాల నాయకులు

రైతులకు ఇబ్బందులు కలగొద్దు

- డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి


మాట్లాడుతున్న చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ: రుణమాఫీ, పంట రుణాలు ఇచ్చే సమయంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. సోమవారం దేవరకొండలో జరిగిన డివిజన్ స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే బాలునాయక్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కమర్షియల్ బ్యాంకుల్లో ఉన్న అన్ని సౌకర్యాలు కో–ఆపరేటివ్ బ్యాంకుల్లో ఉన్నాయని.. రైతులు సద్వినియోగం చేసుకునేలా చైతన్య పర్చాలని ఆయన మేనేజర్లు, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ.. రుణమాఫీ విషయంలో రైతులు ఎలాంటి అపోహలకు తావివ్వొద్దన్నారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్లు దూదిపాళ్ల వేణుధర్‌రెడ్డి, జాల నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, పల్లా ప్రవీణ్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, డీసీఈఓ శంకర్‌రావు, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, సిరాజ్‌ఖాన్, నాయిని మాధవరెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

- రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షుడు దాసు


మాట్లాడుతున్న మహంకాళి దాసు

సూర్యాపేట: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సేవాదళ్ కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షుడు మహంకాళి దాసు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా సేవాదళ్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహాత్మా గాంధీ చెప్పిన విధంగా అహింస, సత్యాగ్రహం, స్వదేశీ భావజాలంతో సేవాదళ్ సంస్థ పనిచేస్తుందన్నారు. ప్రతి గ్రామంలో సేవాదళ్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, 37వ వార్డు కౌన్సిలర్ బైరు శైలేందర్, యువజన కాంగ్రెస్ నాయకులు శబరినాథ్, జిల్లా మహిళా సేవాదళ్ అధ్యక్షురాలు శకుంతలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు చోరీ

చౌటుప్పల్ రూరల్: పట్టపగలు వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తి చోరీ చేశాడు. ఈ ఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామానికి చెందిన కొలను ఎట్టమ్మ గ్రామంలో ఒంటరిగా నివాసముంటోంది. ఆదివారం మధ్యాహ్నం ఇంటి బయట కూర్చున్న ఆమె వద్దకు గుర్తుతెలియని వ్యక్తి వచ్చి తాగడానికి మంచినీళ్లు కావాలని అడిగాడు. నీళ్లు తీసుకురావడానికి ఇంట్లోకి వెళ్లిన ఎట్టమ్మను వెనుక నుంచి అనుసరించిన సదరు వ్యక్తి ఆమె మెడలోని నాలుగు తులాల బంగారు గొలుసు లాక్కొని పారిపోయాడు. వృద్ధురాలు కిందపడిపోవడంతో ఆమె కాలు తుంటి విరిగింది. ఎట్టమ్మకు ముగ్గురు కొడుకులు సంతానం కాగా.. వారు హైదరాబాద్‌లో ఉంటుండడంతో ఆమె ఒంటరిగానే అల్లాపురంలో ఉంటుంది. సోమవారం బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.

భార్య కాపురానికి రావట్లేదని..

- అత్తపై దాడి చేసిన అల్లుడు

నేరేడుచర్ల: భార్య కాపురానికి రావడంలేదనే కోపంతో అత్తపై అల్లుడు దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన సోమవారం నేరేడుచర్లలో జరిగింది. ఎస్‌ఐ రవీందర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం చెరువుతండా గ్రామానికి చెందిన బాణోతు సునీతకు నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం మాటూరు గ్రామానికి చెందిన లావూడి నాగేశ్వర్‌రావుతో 15 ఏళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరికి ముగ్గురు కుమారులున్నారు. గత ఏడాదిన్నర నుంచి సునీత తన పుట్టింటి వద్దనే ఉంటోంది. ఇటీవలే పెద్దమనుషుల సమక్షంలో ఒప్పందం కుదిరినా.. భార్య కాపురానికి రాకపోవడంతో అత్త నీలపై నాగేశ్వర్‌రావు కక్ష పెంచుకున్నాడు. సోమవారం నేరేడుచర్లకు వచ్చిన నాగేశ్వర్‌రావు అత్త నీలను జాన్‌పహాడ్ రోడ్డులో అడ్డగించి ఇనుప రాడ్డుతో ఆమెపై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన నీలను స్థానికులు 108 వాహనంలో మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. నీల పరిస్థితి విషయమంగా ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

భవిష్యత్ మొత్తం కమ్యూనిస్టులదే

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

సూర్యాపేట: పెట్టుబడిదారీ వ్యవస్థ పతనం ఖాయమని, భవిష్యత్ మొత్తం కమ్యూనిస్టులదేనని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని ఎస్‌ఆర్‌ఎస్ గార్డెన్‌లో నిర్వహించిన సీపీఎం జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. మూసీ నది వెంట నివాసముంటున్న పేదలకు ఇళ్లు నిర్మించిన తర్వాతే వారి ఇళ్లను కూల్చివేయాలని డిమాండ్ చేశారు. రైతు బంధు, రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను పక్కకు పెట్టి ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధిపై దృష్టిసారించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామస్థాయి నుంచి ఆలిండియా స్థాయి వరకు మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కొలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్‌రావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నాగారపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం కోసం అలుపెరుగని పోరాటం

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నేరేడుచర్ల: ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అలుపెరుగని పోరాటం చేస్తున్నట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యారంగంలో నెలకొన్న అనేక సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో స్వీపర్లు, నైట్‌వాచ్‌మెన్‌లు, స్కావెంజర్ల సమస్యలపై ఇప్పటికే ప్రభుత్వానికి అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అతి త్వరలోనే కళాశాలల్లో కూడా ఈ సమస్య పరిష్కారం కాబోతుందన్నారు. నూతన విద్య విధానంపై ఇంకా ఎలాంటి స్పష్టత లేదని, అది అమలైనప్పటికీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, అధ్యాపకుల మనుగడకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరతానని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కళాశాలల్లో ఇంకా మిగిలిన కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ కోసం కృషి చేస్తానని అన్నారు. అతిథి అధ్యాపకులకు బేసిక్ పే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటరమణ, జీజేఎల్‌ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిమడుగు సైదులు, అధ్యాపకులు అంజయ్య, సునీత, నర్సింహారావు, ప్రణీతి, శ్రీనివాసులు, నరేందర్, వెంకన్న, గణేష్ తదితరులున్నారు.

నాగార్జునసాగర్‌కు స్వల్పంగా పెరిగిన వరద

- రెండు గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల


దిగువకు విడుదలవుతున్న నీరు

నాగార్జునసాగర్: సాగర్ జలాశయానికి సోమవారం సాయంత్రం స్వల్పంగా వరద పెరిగింది. దీంతో రెండు క్రస్ట్ గేట్లను ఆరు అడుగులు మేర ఎత్తి స్పిల్‌వే మీదుగా 19,880 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి 69,310 క్యూసెక్కుల వరద నీరు వచ్చి జలాశయంలో చేరుతుండగా.. ప్రధాన విద్యుదుత్పాద కేంద్రం ద్వారా 29,679 క్యూసెక్కులు, కుడి, ఎడమ, ఏఎమ్మార్పీ, వరద కాల్వల ద్వారా 19,751 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయంలో నీటిమట్టం గరిష్ట స్థాయిలో 590 అడుగులుగా ఉంది.

ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ఓటరుగా నమోదు చేసుకోవాలి

- పీఆర్‌టీయూ టీజీ వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి


మాట్లాడుతూన్న గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

నార్కట్‌పల్లి: త్వరలో జరగబోయే నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ఆన్‌లైన్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని పీఆర్‌టీయూ టీజీ వ్యవస్థాపక అధ్యక్షుడు, పీసీసీ అధికార ప్రతినిధి, ఏఐసీసీ సభ్యుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఇప్పటివరకు 10,300 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు కోసం ఎన్‌రోల్‌మెంట్ చేసుకున్నట్లు తెలిపారు. నవంబర్ 6వ తేదీ లోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. గతంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన వారు ఉపాధ్యాయులకు సంబంధించిన ఎటువంటి సమస్యలు పరిష్కరించలేదని ఆరోపించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు పీఆర్‌టీయూ టీజీ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్‌రెడ్డి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బాలాజీ, జిల్లా అధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొడదల శంకర్, ఐక్య గురుకులాల కన్వీనర్ గాదె లింగస్వామి, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ ఆదిమల్ల మణిరాజు, కలింగాచారి, శ్రీధర్‌రెడ్డి, మల్లెపాక వెంకన్న, ఓంప్రకాష్ ఉన్నారు.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

ఆత్మకూర్(ఎస్): బాలికను వేధిస్తున్న యువకుడిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఆత్మకూర్(ఎస్) మండలం కోటపహాడ్ గ్రామానికి చెందిన బాలిక సూర్యాపేట పాఠశాలలో చదువుతోంది. సూర్యాపేట పట్టణానికి చెందిన మట్టపల్లి ఉదయ్ ఏడాది కాలంగా ఆ బాలిక వెంటపడి వేధిస్తున్నాడు. పలుమార్లు బాలిక కుటుంబ సభ్యులు ఉదయ్‌ను హెచ్చరించినా తీరు మార్చుకోలేదు. దీంతో బాలిక తల్లిదండ్రులు సోమవారం ఆత్మకూర్(ఎస్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఉదయ్‌పై పోక్సో కేసు నమోదు చేసినట్లు స్టేషన్ హౌజ్ ఆఫీసర్ రత్నావత్ శంకర్‌నాయక్ తెలిపారు.

రిమాండ్ ఖైదీ పరారీ

- అదుపులోకి తీసుకుని తిరిగి జైలుకు తరలించిన పోలీసులు

భువనగిరి క్రైం: భువనగిరి సబ్ జైలు రిమాండ్ ఖైదీ పరారైన ఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోక్సో కేసులో మహ్మద్ ఖాజాఖాన్‌ను అనే వ్యక్తిని ఈ నెల 17న భువనగిరి పట్టణ పోలీసులు జుడీషియల్ కస్టడీ కోసం భువనగిరి సబ్ జైలుకు తరలించారు. ఈ నెల 22న మెడికల్ చెకప్ నిమిత్తం అతడిని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్తుండగా.. పోలీసుల కళ్లుగప్పి పరారయ్యాడు. అదే రోజు అతడిని పోలీసులు పట్టుకుని సబ్ జైలుకు తరలించారు. ఈ విషయం బయటికి రాకుండా జైలు సిబ్బంది జాగ్రత్తపడినట్లు తెలుస్తోంది. ఖాజాఖాన్‌ను పట్టుకునే క్రమంలో అతడికి తీవ్ర గాయాలయ్యాయని, సబ్ జైలులో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు అతడి బంధువులు ఆరోపిస్తున్నారు.

బుద్ధవనాన్ని సందర్శించిన బౌద్ధ గురువులు


బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న బౌద్ధ గురువులు

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని వివిధ బౌద్ధవిహారాలకు చెందిన బౌద్ధ గురువులు సోమవారం సందర్శించారు. సికింద్రాబాద్‌లోని మహాబోధి బుద్ధవిహార్‌లో నిర్వహించిన ×చీవర దాన× వేడుకల్లో పాల్గొని, అనంతరం బుద్ధవనం మెంటార్ చెన్నూరి ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో బౌద్ధ గురువులు, బౌద్ధ భిక్షువులు, బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సభ్యులు బుద్ధవనం సందర్శించారు. బుద్ధవనం చేరుకున్న వీరు ముందుగా బుద్ధ చరిత వనంలోని బుద్ధుని పాదాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం జాతక పార్కు, స్థూపపార్కు, అవకాన బుద్ధ, ధ్యానవనం తదితర ప్రాంతాలను సందర్శించారు. మహాస్థూప అంతర్భాగంలోని ధ్యామందిరంలో బౌద్ధ సంప్రదాయ బద్ధంగా ప్రార్థనలు నిర్వహించి ధ్యానం చేశారు. వీరికి బుద్ధవనం విశేషాలను బుద్ధవనం మెంటార్ ఆంజనేయరెడ్డి తెలియజేశారు. బుద్ధవనం సందర్శించిన వారిలో బౌద్ధ గురువులు ఎటిక మహాతేరో, ఆనంద్, బుద్ధదత్త, సంఘపాల, బుద్ధపాల బంతేలు ఉన్నారు. వీరితో పాటు హరిప్రసాద్, బుద్ధవనం డిజైన్ ఇన్‌చార్జి శ్యాంసుందర్‌రావు, స్థానిక గైడ్ సత్యనారాయణ, సూపర్‌వైజర్ విష్ణు ఉన్నారు.

అర్ధరాత్రి మందుబాబుల వీరంగం

- కట్టమైసమ్మ ఆలయం ఎదుట బొడ్రాయిపై బీరు సీసాలు పగులగొట్టిన గుర్తుతెలియని వ్యక్తులు
- మున్సిపల్ కార్యాలయం కిటికీ అద్దాలు కూడా ధ్వంసం
- అంగన్‌వాడీ కేంద్రంలో గుడ్లు ఎత్తుకెళ్లిన దుండగులు


కిటికీ అద్దాలను పరిశీలిస్తున్న ఎస్‌ఐ భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి తదితరులు

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని మందుబాబులు వీరంగం సృష్టించారు. కట్టమైసమ్మ తల్లి దేవాలయం ఎదుట ఉన్న బొడ్రాయికి బీరు సీసాలను విసిరి పగులగొట్టారు. అదేవిధంగా రాళ్లతో మున్సిపల్ కార్యాలయం కిటికీ అద్దాలను పగులగొట్టారు. జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం తాళం పగులగొట్టి గుడ్లను ఎత్తుకెళ్లారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న గ్యాస్ స్టౌవ్‌ను వెలిగించి గుడ్లను ఉడకబెట్టుకొని తినడం విశేషం. సోమవారం ఉదయం కట్టమైసమ్మ తల్లి ఆలయాన్ని శుభ్రం చేయడానికి వెళ్లిన వంగూరి సాలమ్మ బీరు సీసాలు పగులగొట్టి ఉండటాన్ని గమనించి స్థానికులను విషయం చెప్పింది. దీంతో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, అంగన్‌వాడీ టీచర్ జంగమ్మ, ఆలయ కమిటీ నిర్వాహకులు వేర్వేరుగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ భాస్కర్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి ప్రధాన కూడళ్లలో ఉన్న సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించారు. రేవనపల్లి, పోచంపల్లిలో ఉన్న బెల్టుషాపుల నిర్వాహకుల ద్వారా అర్ధరాత్రి మద్యం కొనుగోలు చేసిన వారి వివరాలు, ఫోన్‌పే, గూగుల్‌పే చేసిన వ్యక్తుల వివరాలపై పోలీసులు ఆరా తీశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న బెల్ట్ షాపులను వెంటనే మూసి వేయించాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి కోరారు.

దుండగులను శిక్షించాలని ధర్నా..

కట్ట మైసమ్మ దేవాలయం బొడ్రాయికి బీరు సీసాలను పగులగొట్టిన దుండగులను వెంటనే గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోచంపల్లి పట్టణ కేంద్రంలో గాంధీనగర్ దుర్గ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, రాత్రివేళ గస్తీ పెంచాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మోటె రాజు, అంకం సాయి, చేరాల సుధీర్, కట్కూరి లింగస్వామి, జయసూర్య, బాలకృష్ణ, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.